విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న మెదక్‌టుడే దినపత్రికలో విలేకరులుగా పనిచేయుటకు బ్యూరో, మండలలా , జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

RNI NO,TELTEL/2023/88524
మెదక్ టుడే
తెలుగు దినపత్రిక MEDAK TODAY

Call us now!
9494117870

RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY తెలుగు దిన పత్రిక...

ఆదివారం, మే 11 2025 మెదక్ పేజీలు :4 వెల రూ.:2 ఎడిటర్: సిహెచ్. శివకుమార్ సంపుటి 02 సంచిక 210

## భారత్, పాక్ మధ్య శాంతి ఒప్పందం..

# సరిహద్దుల్లో శాంతి శంఖారావం

**అమెరికా:** శనివారం సాయంత్రం భారత్, పాకిస్తాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. భారత సైన్యం సమాధానం కారణంగా పాకిస్తాన్ ఎట్టకేలకు వెనక్కి తగ్గింది. చివరకు అమెరికాను రాయబారం కోసం వేడుకోగా, ట్రంప్ చర్చలతో భారతదేశం కాల్పుల విరమణకు అంగీకరించింది. విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపిన వివరాల ప్రకారం పాకిస్తాన్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ ఈరోజు మధ్యాహ్నం 15:35 గంటలకు భారత ఫోన్ చేశారు.భారత ప్రామాణిక సమయం ప్రకారం సాయంత్రం 17.00 గంటల నుంచి భూమి, వాయు, సముద్రంపై కాల్పులు, సైనిక చర్యలను ఇరుపక్షాలు నిలిపివేయాలని ఒప్పందం కుదిరిందన్నారు. ఈ ఒప్పందాన్ని అమలు చేయాలని ఈరోజు రెండు పార్టీలకు ఆదేశాలు అందాయన్నారు. ఈ క్రమంలో డైరెక్టర్ జనరల్ మిలిటరీ ఆపరేషన్స్ మే 12న మధ్యాహ్నం 12 గంటలకు మళ్లీ చర్చించనున్నట్లు వెల్లడించారు.కాల్పుల విరమణను ధృవీకరిస్తూ, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ సైతం సోషల్ మీడియా ఎక్స్



వేదికగా స్పందించారు. భారతదేశం, పాకిస్తాన్ ఈరోజు కాల్పులు, సైనిక చర్యలను నిలిపివేయడానికి అంగీకరించాయని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశం నిరంతరం దృఢమైన, అచంచలమైన వైఖరిని ఇలాగే కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.ధైర్యమైన నిర్ణయంపాకిస్తాన్ దాడుల విషయంలో కేవలం ప్రతిసారీ మౌనంతో సాధ్యపడదని భారత్ ఇటీవల దాడులతో నిరూపించింది. ఈ క్రమంలోనే భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. భారత్, తన శక్తిని మౌనంగా చూపించకుండా, స్పష్టంగా వ్యూహాత్మకంగా పాకిస్తాన్ దురుద్దేశాలకు గట్టి కౌంటర్ ఇచ్చింది. ఈ ప్రతిస్పందనతో పాక్ చివరికి వెనక్కి తగ్గింది. అమెరికా మధ్యవర్తిత్వంతో, కాల్పుల విరమణ ఒప్పందానికి భారత్ అంగీకరించింది.చివరకు శాంతికే..ఈ నేపథ్యంలో శనివారం (మే 10న) సాయంత్రం ఈ పరిస్థితులకు ముగింపు లభించింది. అయితే శాంతి అంటే బలహీనత మాత్రమే కాదు. అది సమర్థత, స్థిరత్వం, దేశ ప్రజల పట్ల నిబద్ధత గురించి ఆలోచించి తీసుకున్న నిర్ణయమని చెప్పవచ్చు. ఈ పరిణామం శాంతిని నిలుపుకోవడంతోపాటు సైనిక శక్తి ఎలా ఉపయోగిస్తుందో భారత్ మరోసారి పాకిస్తాన్ సహా అనేక దేశాలకు చూపించింది. ఈ క్రమంలో ఇరు దేశాల ప్రజల ప్రాణాల గురించి ఆలోచించిన భారత్ చివరకు శాంతి విధానానికి సమ్మతించింది.

## మిస్ వరల్డ్ పోటీలపై యుద్ధం ఎఫెక్ట్..

# సీఎం రేవంత్ దూరం



**హైదరాబాద్ :** భారత్ పాకిస్థాన్ యుద్ధ ప్రభావం హైదరాబాద్ లో జరిగే మిస్ వరల్డ్ -2025 పోటీలపై పడింది. నేటి సాయంత్రం జరగనున్న 72వ మిస్ వరల్డ్ పోటీల ప్రారంభోత్సవానికి సీఎం రేవంత్ రెడ్డి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. యుద్ధం నేపథ్యంలోనే దూరంగా ఉంటున్నట్లు ఆయన కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇవ్వాల్సిన డిన్నర్ ను కూడా రద్దు చేసుకున్నారు.ఇదిలా ఉండగా.. ఇండో పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయాలని, లేదా వాయిదా వేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. నేటి నుంచి ఈనెల 31వ తేదీ వరకూ నగరంలోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట బందోబస్త్ ఏర్పాట్లు చేస్తోంది. జూన్ 1న హైటెక్స్ లో గ్రాండ్ ఫినాలే జరగనుండగా.. 120 దేశాలకు చెందిన సుందరీమణులు ఈ పోటీల్లో పాల్గొననున్నారు.

## మూడంచెల భద్రత మధ్య మిస్ వరల్డ్ పోటీలు..

# భాగ్యనగరానికి 110 దేశాల సుందరీమణులు




**హైదరాబాద్:** ఎప్పుడెప్పుడా అని ఎదురు చూసిన 72వ మిస్ వరల్డ్ పోటీలు అత్యంత ఘనంగా తెలంగాణా రాష్ట్రంలో ప్రారంభం అవుతు న్నాయి. భారత్ పాకిస్తాన్ మధ్య యుద్ధం కొనసాగుతున్న వేళ మిస్ వరల్డ్ పోటీలు వాయిదా పడతాయా అని భావించినా, అలాంటిదేమీ లేదని ఈరోజు సాయంత్రం మిస్ వరల్డ్ పోటీలు అట్టహాసంగా ప్రారంభం కానున్నాయి.72వ మిస్ వరల్డ్ పోటీల ప్రారంభోత్సవానికి రంగం సిద్ధంఅత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య హైదరాబాద్ లో ఈ సాయంత్రం 72వ మిస్ వరల్డ్ పోటీల ప్రారంభోత్సవానికి రంగం సిద్ధం అయింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 'తెలంగాణ జరూర్ ఆనా' నినాదంతో నిర్వహిస్తున్న ఈ పోటీల ప్రారంభోత్సవానికి గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం ముస్తాబయింది. దాదాపు 110 దేశాల ప్రతినిధులు ఇప్పటికే నగరానికి చేరుకుని రిహార్సల్స్ పూర్తి చేయగా, మన దేశానికి నందిని గుప్తా ప్రాతినిధ్యం వహిస్తున్నారు.వెయ్యి మందికి పైగా అతిధులు, చిత్ర పరిశ్రమ ప్రముఖులు, సెలబ్రిటీలు ఈ మిస్ వరల్డ్ పోటీలను చూసేందుకు హాజరుకానున్నారు. 350 మంది పైగా కళాకారులు, దాదాపు రెండు గంటల పాటు చేసే విన్యాసాలు, కళా ప్రదర్శనలతో మిస్ వరల్డ్ పోటీల ప్రారంభోత్సవం అలరించనుంది. మిస్ వరల్డ్ చరిత్రలో మొదటి సారి మన దేశం వరుసగా రెండు సంవత్సరాలు పోటీలను నిర్వహించడం ప్రత్యేకతగా నిలిచింది.

## భారత సైనికులకు మద్దతుగా

# కిషన్‌రెడ్డి కీలక పిలుపు

**హైదరాబాద్:** పాకిస్తాన్ చేసిన అరాచకాలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ గట్టిగా సమాధానం చెబుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. నరేంద్రమోదీ నాయకత్వంలో పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి గట్టిగా భారత ఆర్మీ జవాబు చెప్పారని అన్నారు. భారత సైనికులు ధైర్యంతో, సాహసంతో వీరోచితంగా పాకిస్తాన్‌లోని 9 ప్రాంతాల్లో ఉగ్రవాదుల శిక్షణా కేంద్రాలు, ఉగ్ర వాదుల ఇండ్లను మట్టుబెట్టారని చెప్పారు. పాకిస్తాన్ దుశ్చర్యలకు వ్యతిరేకంగా భారత సైన్యం వీరోచితంగా పోరాటం చేస్తోందని అన్నారు. భారతదేశం మీద జరిగిన ఉగ్రవాదుల దాడికి గానూ పాకిస్తాన్ క్షమాపణ చెప్పాల్సింది పోయి.. మన దేశంలోని చాలా ప్రాంతాల్లో, పౌర నివాసాలపై, సైనికులకు సంబంధించిన




కేంద్రాలపై దాడులు చేస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉగ్రవాదుల నిర్మూలన లక్ష్యంగా పోరాటం చేస్తున్న భారత సైనికులకు ఆత్మస్థైర్యం, శక్తి, విజయం కలగాలని ఇవాళ(శనివారం) బషీర్‌బాగ్ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో భారతదేశానికి మద్దతుగా భక్తులు నినాదలు చేశారు. జై శ్రీ రామ్.. జై రామ్ లక్ష్మణ్ జానకి.. జై బోలో హనుమాన్‌కి.. జై భవానీ.. జై శివాజీ నినాదాలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. దేశ భద్రత కోసం పోరాడుతున్న యోధుల రక్షణకు అమ్మవారి ఆశీర్వాదం కలగాలని కిషన్‌రెడ్డి మొక్కుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.

## ఆపరేషన్ సిందూర్ కేంద్రమంత్రి

# బండి సంజయ్‌కు తెలుగు విద్యార్థుల లేఖ

**హైదరాబాద్:** యుద్ధ ప్రాంతంలో చిక్కుకుపోయామని.. తమను ఆదుకోవాలని, కశ్మీర్ నుంచి సురక్షిత ప్రాంతానికి తరలించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్‌కు యూనివర్సిటీకి చెందిన ఏపీ, తెలంగాణ విద్యార్థులు ఇవాళ(శనివారం) లేఖ రాశారు.వెంటనే కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. జిల్లా కలెక్టర్, వర్సిటీ డీన్‌తో బండి సంజయ్ మాట్లాడారు. తక్షణమే సురక్షిత ప్రాంతానికి తరలించాలని బండి సంజయ్ కోరారు. ఏపీ, తెలంగాణకు చెందిన 23 మంది విద్యార్థులను జమ్మూకశ్మీర్ యంత్రాంగం తరలిస్తున్నారు.

ఒంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతో జమ్మూ కశ్మీర్ లోని యుద్ధ ప్రాంతంలో చిక్కుకుపోయి ఆందోళనకు గురవుతున్న తెలుగు విద్యార్థులను జమ్మకశ్మీర్ అధికార యంత్రాంగం సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు



సిద్ధమైంది. తెలంగాణ, ఏపీకి చెందిన మొత్తం 23 మంది విద్యార్థులు కశ్మీర్ యుద్ధ ప్రాంతం నుంచి సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. జమ్మూ కశ్మీర్ లోని షేర్-ఇ-కాశ్మీరీ వ్యవసాయ విజ్ఞాన, సాంకేతిక విశ్వవిద్యాలయం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 23 మంది తెలుగు విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. గత కొద్దిరోజులుగా పాకిస్తాన్ డ్రోన్ల సాయంతో, క్షిపణులతో కశ్మీర్‌లోని ప్రజలు నివసిస్తున్న ఇళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆర్మీ శిబిరాలపై దాడి చేస్తుండటంతో ఆ ప్రాంత ప్రజలంతా తీవ్రమైన భయాందోళనల్లో ఉన్నారు. ఎప్పుడు ఏమవుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. దీనికితోడు అక్కడి ఎయిర్ పోర్టులు మూసివేయడంతో అక్కడ చదువుకుంటున్న తెలుగు విద్యార్థులు బయటకు రాలేక ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో తమ దుస్థితిని వివరిస్తూ 23 మంది తెలుగు విద్యార్థులు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు లేఖ రాశారు.పరిస్థితి భయానకంగా ఉంది.. సాయం చేయండి... 'మేము యుద్ధ ప్రాంతంలో చిక్కుకుని ఉన్నాం.

# ఓపికకు హద్దు ఉంటుంది

మాజీ మంత్రి హరీష్ రావు



**హైదరాబాద్, మే 10:** భారత్ - పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులపై మాజీ మంత్రి హరీష్ రావు స్పందించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. సహనానికి, ఓపికకు హద్దు ఉంటుందని.. చాలా సంవత్సరాలు ఓపికగా చూశామని... ఇప్పుడు భరించేది లేదని దేశ ప్రజల భద్రతే ముఖ్యమని స్పష్టం చేశారు. మతం పేరు అడిగి టూరిస్టులను చంపడం దేశ ప్రజల మనసులను కలచి వేసిందన్నారు. ఇలాంటి సమయంలో దేశంలోని ప్రతీ యువతీ యువకుడు త్యాగానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సైనికుల కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత ఈ దేశ ప్రజలపై ఉందన్నారు. 'మీ ధైర్యమే మాకు శక్తి, మీ నిబద్ధత మాకు గర్వకారణం, మీ పోరాటం మాకు స్ఫూర్తి, భారత దేశ సైనికులను చూసి గర్వపడుతున్నాం' అని అన్నారు.సరిహద్దులు అంటే భౌగోళికంగానే కాదు ఈ దేశ ప్రజల భద్రత, దేశ భవిష్యత్తు కూడా అని... దానిని నిలబెట్టడానికి సైనికులు పోరాడుతున్నారని తెలిపారు. పాకిస్థాన్.. భారత దేశం నుంచి విడిపోయినప్పటికీ మన దేశాన్ని ఇబ్బంది పెట్టాలని ఉగ్రవాదులను పెంచి పోషిస్తోందని మండిపడ్డారు. ముంబైలో తాజ్ హోటల్‌పై పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు దాడి చేశారన్నారు.

## మిగ్ 21 కెప్టెన్ ఉత్తమ్ రిపోర్టింగ్ సర్..

# మన మంత్రి ఫైటర్ జెట్ పైలట్



**హైదరాబాద్:** మిగ్ 21, మిగ్ 23... రష్యా డిజైన్డ్ ఫైటర్ జెట్లు.. మిగ్ 21 సూపర్ సోనిక్ ఇంటర్ సెప్టర్. సింగిల్ ఇంజిన్ ఫైటర్. దాడులు చేయడంతో పాటు గాల్లోంచి గాల్లోనే శత్రు విమానాలను కూల్చేసే ఫైటర్ జెట్ అన్నమాట. మిగ్ - 23 అనేది వేరియబుల్ స్వీప్ వింగ్ ఫైటర్. ఇది గ్రౌండ్ అటాక్- వైమానిక దాడి రెండింట్లోనూ వినియో గిస్తారు. మిగ్ మెరుపు వేగం దీని సొంతం.తెలుగు రాష్ట్రాల్లో బహుశా ఈ రెండు యుద్ధ విమానాలను నడిపిన ఏకైక వ్యక్తి తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అయి ఉంటారు. రాజకీయాల్లోకి రాక పూర్వం యుద్ధ విమాన పైలట్ ఈయన. రాష్ట్రపతి భవన్ రక్షణ అధికారిగానూ పనిచేశారు.తాజాగా పాకిస్థాన్ తో యుద్ధం నేపథ్యంలో టెరిటోరియల్ ఆర్మీ సేవలను కూడా వాడుకునేలా ఆర్మీ చీఫ్ కు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. దీంతో ప్రాదేశిక సైన్యంగా భావించే వివిధ రంగాల్లో ఉన్నవారు యుద్ధంలోకి వెళ్లే అవకాశం వచ్చింది. అంటే.. సైన్యంలో గతంలో పనిచేసినవారు, గౌరవ హోదాలు పొందినవారు యుద్ధంలో పాల్గొనవచ్చు అన్నమాట.ఇదే నేపథ్యంలో చూస్తే తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా సైన్యం తరఫున యుద్ధానికి వెళ్తానని అంటున్నారు.

## మండుటెండను లెక్కచేయని చంద్రబాబు..

# అనంత పర్యటనలో సీఎం సీరియస్

ముఖ్యమంత్రి చంద్రబాబు వర్క్ కమిట్‌మెంట్ ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఒకసారి ఏదైనా డిసైడ్ అయ్యారంటే ఆయన మాట ఆయనే వినరని పేరు. ఇక 75 ఏళ్ల వయసులో 45 ఏళ్ల క్రితం నాటి సీఎం ను చూస్తారని చెబుతున్న చంద్రబాబు మాటల్లోనే కాదు చేతల్లోనూ ఆ పని చేసి చూపిస్తున్నారు. అనంతపురం జిల్లాలో పర్యటించిన సీఎం చంద్రబాబు హంద్రీనీవా పనుల పరిశీలనకు వెళ్లారు. ఆ సమయంలో దాదాపు 40 డిగ్రీలకు పైనే ఉష్ణోగ్రతలు నమోదైనా సీఎం మాత్రం ఏ మాత్రం లెక్క చేయలేదు. హుషారుగా తిరగడమే కాకుండా, తన వెంట ఉన్న అధికార సిబ్బందినీ పరుగులు పెట్టించారు.రాయలసీమకు వరప్రసాదాయినిగా పేర్కొనే



హంద్రీనీవా పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. మండే ఎండను సైతం లెక్క చేయకుండా దాదాపు గంట పాటు ప్రాజెక్టు వద్దే పనులను సమీక్షించారు. ప్రాజెక్టులో పూడిక తీత పనులను స్వయంగా పరిశీలించారు. ప్రాజెక్టు పనులను వేగంగా పనిచేయాలని ఆదేశించారు. అనంతరం జరిగిన సభలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పీ-4 పథకంపై కీలక వ్యాఖ్యలు చేశారు సీఎం చంద్రబాబు. రాష్ట్రంలో పేదలు ఎక్కువగా ఉన్నారని చెప్పిన సీఎం.. వారి సంక్షేమం బాధ్యత పూర్తిగా ప్రభుత్వానిదే కాదన్నారు. సమాజం నుంచి పైకి వచ్చిన ఉన్నత ఆదాయ వర్గాల వారు పేదలకు సాయపడాలని పిలుపునిచ్చారు. ఇప్పుడు ఉన్నత చదువులు చదివి బాగుపడిన వారంతా పేదల కష్టం నుంచే ఎదిగారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీ-4కు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు

మెదక్ టుడే
MEDAK TODAY తెలుగు దిన పత్రిక...
ఆదివారం, మే 11 2025

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఏసీపీ ఎం. రమేష్



**గోదావరిఖని,మే10,** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి, భారత సరిహద్దులో విద్యుత్ పరిస్థితుల నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝ, పెద్దపల్లి డిసిపి కరుణాకర్ ఆదేశాల మేరకు గోదావరిఖని ఏసిపి ఎం రమేష్ పర్యవేక్షణలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో గోదావరిఖని వన్ టౌన్ పరిధి గోదావరిఖని బస్టాండ్, మెడికల్ కళాశాల, హాస్పిటల్, సింగరేణి ఏరియా హాస్పిటల్, జిఎం కార్యాలయం, గౌరవ కోర్టు పరిసరాలు అలాగే ముఖ్యంగా ఎక్కువ జనసంచారంతో రద్దీగా ఉండే ప్రాంతాలలో బాంబు డిస్పోజల్ టీం, మరియు డాగ్స్ స్క్వాడ్ బృందాలతో లగేజ్ పార్శిలను, బ్యాగులను తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో గోదావరిఖని ఏసిపి, ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ప్రజల రక్షణ భద్రత చర్యలలో భాగంగా డాగ్ మరియు బాంబు స్క్వాడ్లతో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులను గమనిస్తే వస్తువులు కనిపిస్తే సందేహాస్పదంగా ఉన్న వాహనాలు సమాచారాన్ని పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. భవిష్యత్తులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని ఏసిపి తెలిపారు. ఈ తనిఖీలలో గోదావరిఖని ఎస్సైలు భూమేష్, రమేష్, శ్రీనివాసులు, కోటేశ్వర్ బాంబు స్క్వాడ్ డాగ్ స్క్వాడ్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# 24 గంటల్లోనే దొంగలను ఛేదించిన సుల్తానాబాద్ పోలీసులు

**అదుపులోకి తీసుకున్న 15 కిలోల ఇత్తడి సామాగ్రి**

**వివరాలను వెల్లడించిన ఎస్సై శ్రావణ్ కుమార్**

**సుల్తానాబాద్, మే 10 :** దొంగతనాలు చేసి జల్సాగా జీవితం గడపాలని ఆలోచించిన ఇద్దరు దొంగలను 24 గంటలు గడవక ముందే సుల్తానాబాద్ పోలీసులు చాకచక్యంగా ఛేదించి అదుపులోకి తీసుకున్నారు.ఎస్సై శ్రావణ్ కుమార్ కథనం ప్రకారం మండలంలోని దేవునిపల్లి శ్రీ లక్ష్మీ నంబలాద్రి దేవాలయంలో అర్ధరాత్రి సమయంలో ఇద్దరు దొంగలు చోరీకి పాల్పడగా, పోలీసులు అధునాతన టెక్నాలజీని వినియోగించి ప్రస్తుతం పెద్దపల్లి శాంతినగర్ లో ఉంటున్న జూలపల్లి మండలం తెలుకుంట గ్రామానికి చెందిన కుర్ర రవి( 25 ) సంవత్సరాలు,రవి మిత్రుడు పెద్దపల్లి శాంతినగర్ కు చెందిన ఆటో డ్రైవర్ ఎండి అన్వర్ ఇద్దరు కలిసి సులభంగా డబ్బులు సంపాదించి జల్సాగా జీవించాలని ఆలోచనకు వచ్చారని, గతంలో రవి కి దొంగతనంలో అనుభవం ఉండడంతో దొంగతనానికి పాల్పడితే జల్సా గా బతకవచ్చుని,ఆలోచనతో సుల్తానాబాద్ మండలంలోని దేవునిపల్లి లక్ష్మి నరసింహ స్వామి ఆలయం వద్ద ఉదయం నుండి సాయంత్రం వరకు రెక్కీ నిర్వహించి,దేవాలయంలో గంగాళం తో పాటు యాగశాల వద్ద ఉన్న నాగే పడిగే రెండింటి బరువు 15 కిలోలు రెండు ఇత్తడివి చోరీకి పాల్పడి వాటిని విక్రయించేందుకు కరీంనగర్ తరలిస్తుండగా నారాయణపూర్ ఎక్స్ రోడ్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న పోలీసులకు అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకొని విచారించగా, దొంగతనానికి పాల్పడినట్లు అంగీకరించారని,ఇద్దరిని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# ఇద్దరి మృతికి కారణమైన డ్రైవర్ కు జైలు శిక్ష

**సుల్తానాబాద్, మే 10** రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతికి కారణమైన డ్రైవర్ కు 10 నెలల జైలు శిక్ష సుల్తానాబాద్ సివిల్ కోర్టు జూనియర్ జడ్జి దుర్గం గణేష్ విధించినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం 2016 సంవత్సరంలో మండలంలోని నారాయణపూర్ ఎక్స్ రోడ్ సుగ్లాం పల్లి వద్ద అజాగ్రత్తగా అతివేగంగా లారీని నడుపుతూ వచ్చిన లారీ డ్రైవర్ ట్రాక్టర్ ను ఢీకొట్టడంతో ట్రాక్టర్ డ్రైవర్ పొన్నాల రవికి తీవ్ర గాయాలు కాగా ట్రాక్టర్ లో ఉన్న మరో ఇద్దరూ. కలవేని అశోక్ ( 22 ) సంవత్సరాలు, ఎలబోతారం కుమార్ ( 28 ) సంవత్సరాలు అక్కడికక్కడే మృతి చెందారని తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న అప్పటి ఎస్సై రాజేష్ కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారని,నేడు సాక్షులను కోర్టు కానిస్టేబుల్ దేవరాజు ప్రవేశపెట్టగా పి పి శ్యాంప్రసాద్ సాక్షదారాలను నిరూపించడంతో సివిల్ జడ్జ్ దుర్గం గణేష్ సాక్షాదారాలను పరిశీలించి లారీ డ్రైవర్ కు 10 నెలల జైలు శిక్ష విధించగా ఠాగూర్ అర్జున్ సింగ్ ను జైలుకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# సింగరేణి విస్తరణ పై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సమీక్ష



**గోదావరిఖని,మే10,** ముగ్గ్ర రంగంలో అగ్రస్థానంలో ఉన్న సింగరేణి రానున్న రోజుల్లో క్రిటికల్ మిన రల్స్ సంప్రదాయతర ఇందన వనరుల రంగంలో ప్రవేశించి తన సత్తాను చాటాలని 136 సంవత్సరాల మైనింగ్ అనుభవాన్ని ఉపయోగించుకొని, సంస్థ భవిష్యత్తుకు సుస్థిర ప్రణాళికలు రూపొందించుకోవాలని, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆదేశించారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సింగరేణి భవిష్యత్తు విస్తరణ ప్రాజెక్టులపై డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సమీక్షించారు. గ్రాఫిట్ , లితీయం, కాపర్ తదితర కనీసలకు రానున్న రోజుల్లో మంచి డిమాండ్ ఉన్న నేపథ్యంలో వాటి అన్వేషణకై ఉన్న అవకాశాలు అన్నింటిని అందుపుచ్చుకొని ముందుకు వెళ్లాలని నిర్దేశించారు. ఇప్పటికే కన్సల్టెంట్ ఏజెన్సీలను నియమించుకొని ముందుకు వెళుతూ ఉండటంపై సంతృప్తిని వ్యక్తం చేశారు. అనుభవతులైన అధికారుల ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. అలాగే సంప్రదాయేతర ఇందన వనరుల వినియోగం పెరుగుతున్నందున సింగరేణి ప్రాంతాల్లోనూ దేశంలోని దరి ప్రాంతాలలో అందుబాటులో ఉన్న అవకాశాల అన్వేషణకై సమగ్ర పరణాళికలతో ముందుకు సాగాలన్నారు. రాజస్థాన్ తో చేసుకున్న అవగాహన ఒప్పందం మేరకు విద్యుత్ సోలార్ ప్లాంట్ ఏర్పాట్లపై కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎనర్జీ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి సి అండ్ ఎండి అండ్ బలరాం నాయక్, ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి కృష్ణ భాస్కర్, సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

# భాజపా అధ్యక్షుడిగా వడ్ల సంతోష్ నియామకం



**పాపన్నపేట,మే,10, మెదక్ టుడే న్యూస్:**పాపన్నపేట మండల భాజపా అధ్యక్షుడిగా వడ్ల సంతోష్ ను నియమించారు.మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆదేశాల మేరకు..జిల్లా భాజపా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ శనివారం నర్సాపూర్ పార్టీ కార్యాలయంలో ఈనియామక పత్రం ఆయనకి అందజేశారు.ఈసందర్భంగానూతన అధ్యక్షుడు వడ్ల సంతోష్ మాట్లాడారు..పార్టీ ని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.ఇందులో భాగంగా మెదక్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బైండ్ల సత్యనారాయణ,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్,జిల్లా నాయకులు శంకరయ్య తదితరులు ఉన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు



**రామాయంపేట మండలం మే 10 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి :**శనివారం రామాయణపేట మండలం అక్కన్నపేట లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి కొనుగోలు కి సంబంధించిన రిజిస్టర్ లను పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లా డు తూ...కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యంకు తేమశాతం రాగానే కొనుగోలు ప్రక్రియ మొదలవ్వాలని... ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించాలని తెలిపారుకొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన వివరాలు, రైతుల ఖాతా వివరాలను ఎలాంటి ఆలస్యం కాకుండ ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు అకాల వర్షాల నేపథ్యంలో ఎప్పటికప్పుడు జాగ్రత్తగా ఉండాలని సరిపడా టార్పాలిన్ లను,గన్ని సంచులను అందుబాటులో ఉంచుకోవాలని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు కొనుగోలు చేసిన ధాన్యానికి అనుగుణంగా..లారీలను ముందస్తుగా అందుబాటులో ఉంచుకోవాలన్నారుఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, మండల తహసీల్దార్ పాల్గొన్నారు

# ప్రమాదవశాత్తూ నీట మునిగి వ్యక్తి మృతి



**పాపన్నపేట,మే,10,మెదక్ టుడే న్యూస్:**ప్రమాదవశాత్తూ నీట మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని అన్నారం గ్రామంలో శనివారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం.గ్రామానికి చెందిన జనుముల శివరాములు (35) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుం టున్నాడు.శనివారం గ్రామ శివారులోని కొత్తకుంట వద్ద ఉపాధి హామీ పనుల కోసం కుటుంబ సభ్యులు, గ్రామస్థులు అందరూ కలసి వెళ్లారు.అందరూ పనులు చేస్తుండగా శివరాములు కాలకృత్యాలు తీర్చుకునేందుకు సమీపంలో ఉన్న వాటర్ షెడ్ చెక్ డ్యాం వద్దకు వెళ్ళాడు.ఈ క్రమంలో ప్రమాదవశాత్తూ నీట మునిగిపోయాడు.అతను రాక పోయేసరికి కుటుంబీకులు చెక్ డ్యాం వద్దకు వెళ్లగా ఒడ్డున చెప్పులు, దుస్తులు కనిపించాయి.నీటిలో గాలించగా మృతదేహం కనిపించింది.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించి భార్య పావని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ మెదక్ జిల్లా చైర్మన్ గా బాలసాయి ప్రసాద్




**చేగుంట,మే 10, మెదక్ టుడే న్యూస్ :**జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ ( నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్) మెదక్ జిల్లా చైర్మన్ గా బాలసాయి ప్రసాద్ కు నియామక పత్రం అందజేసినట్లు జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ ఎంవిఎల్ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బాలసాయి ప్రసాద్ మాట్లాడుతూ తనకు జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ చైర్మన్ గా నియమించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మెదక్ జిల్లా మాసాయిపేట మండలం పోతాన్ పల్లి గ్రామానికి చెందిన బాలసాయి ప్రసాద్ నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ మెదక్ చైర్మన్ గా మారుమూల గ్రామ ప్రాంతం నుండి నియామకమయ్యారు. తనకు అప్పగించిన బాధ్యతలను మనస్సాక్షిగా, క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. తనకు మెదక్ జిల్లా చైర్మన్ గా బాధ్యతలు అప్పగించిన వ్యవస్థాపక జాతీయ చైర్మన్ డాక్టర్ ఎంవిఎల్ నాగేశ్వరరావు కు కృతజ్ఞతలు తెలిపారు. కాగా చైర్మన్ గా తన ఎంపికకు సహకరించిన జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ పొట్టపెంజర రమేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ ద్వారా వినియోగదారులు నేరుగా మార్కెట్లో పాల్గొనేలా చేయడంతో పాటు ప్రజా సంక్షేమాన్ని సాధించడానికి కృషి చేస్తామన్నారు. ప్రైవేటు, ప్రభుత్వ రంగాలకు చెందిన అన్ని వస్తువులు, సేవలు, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ పరిధిలోకి వస్తాయన్నారు. వినియోగదారుల హక్కులను అమలు చేయుటకు తయారీదారులు, వ్యాపారులు, విక్రేతలు, సేవల ప్రధాతల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడటానికి జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ వినియోగదారుల చేతుల్లో ఒక ఆయుధం లాగా పనిచేస్తుందని పేర్కొన్నారు. మెదక్ జిల్లా వినియోగదారుల హక్కుల కమిషన్ చైర్మన్ గా ఎన్నికైన బాలసాయి ప్రసాద్ ను పలువురు అభినందిస్తూ, శుభాకాంక్షలు తెలియజేశారు.

# అమ్మ - అనంత ప్రేమ 11 మే "జాతీయ మాతృ దినోత్సవం" సందర్భంగా

అమ్మ లేని జన్మ లేదు. అమ్మే కదా ఆది గురువు. అమ్మ పదానికి వైరి లేరు. అమ్మ అంటే దైవ సమానం. అమ్మను తలవని రోజు లేదు. అమ్మ ప్రేమకు ప్రత్యామ్నాయం లేదు. అమ్మ పాల కన్న పోషకాహారం లేదు. అమ్మ లేని బతుకు లేదు. అమ్మ దీవెన కన్న అమూల్యమైంది లేదు. నా జన్మకు తను పునర్జన్మను పొంది, నా నవ్వులకు తానే ఇంధనం వలె కరిగి, నా తొలి పలుకులకు ఆది గురువై, నా ఆకలి తెలిసిన ఏకైక అమృత హస్తమై, నా చిరునవ్వులతోనే తాను కడుపు నింపుకుంటూ నా నీడలా నిలిచింది అమ్మ. కుటుంబాన్ని ఏకం చేసే మహాశక్తి అమ్మ. ఇంటి గడపకు పూసిన పసుపు పారాణి అమ్మ. అన్నామృత వర్షిణి అమ్మ. బొడ్డు పేగు బంధం రుచి చూపినా, మమతానురాగాలు పంచినా, ఇసుమంతైనా కృతజ్ఞతను ఆశించని అపురూప దేవత అమ్మ. ఆమె చల్లని ఒడి, ప్రశాంతతను పంచే గుడి. పిల్లల గుండెల్లో కొలువైన దేవత అమ్మ. పిల్లల ముఖాల్లో నవ్వుల పువ్వులు పూయించగ నేర్పరి అమ్మ. 'అమ్మ' అనే మాట అనిర్వచనీయమైన ఓ అద్భుత భావన. అమ్మ హృదయం హిమాయమంత చల్లదనం. ఆవేశమెరుగక బేషరతుగా ప్రేమలు పంచే అమాయక త్యాగశీలి అమ్మ. అపురూప ప్రేమకు ప్రతిరూపమే అమ్మ. అమ్మ ప్రేమ, అమ్మ రొమ్ము పాలు అత్యంత స్వచ్ఛమైనవి. పిల్లల ఉనికి, పిల్లల ఊపిరి అమ్మే. అమ్మకు అభయహస్తం నాన్న. అమ్మ ప్రేమను తత్సమానం లేదు.

జాతీయ మాతృ దినోత్సవం:ఆకాశమంత అనురాగం, అంతరిక్షమంత సహనం, ఎవరెస్టుతో వ్యక్తిత్వం, మహోన్నత ప్రేమ శిఖరం అమ్మ. మాతృమూర్తి త్యాగానికి ప్రత్యామ్నాయం లేదు. అమ్మను నిత్యం మనసులో కొలుచుకున్నప్పటికీ ప్రతి ఏట మే మాసం 2వ ఆదివారం, అనగా 11 మే 2025 రోజున ప్రపంచవ్యాప్తంగా "జాతీయ మాతృ దినోత్సవం" లేదా "నేషనల్ మదర్స్ డే" నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది. 1914లో అమెరికన్ అన్నా జార్విస్ ప్రారంభించిన మాతృ దినోత్సవం రోజుల ప్రతి ఒక్కరు తమ అమ్మ పాదాల చెంతకు చేరి, పాదాలకు నమస్కరించి, ఆమె అమూల్య దీవెనలు పొంది అమ్మ ముఖంలో స్వచ్ఛమైన నవ్వులను చూద్దాం. మాతృదినోత్సవ శుభవేళ అమ్మతో విహారయాత్ర, కలిసి వంట చేయడం, చిన్నపాటి ఫోటో ఆల్బంను అమ్మ ఒడిలో పడుకొని చూడడం, లాంగ్ డ్రైవ్ వెళ్లడం, రోజంతా కలిసి గడపడం, అమ్మకు నచ్చిన బహుమతులు లేదా గ్రీటింగ్ కార్డులు ఇవ్వడం లాంటివి చేయవచ్చు. అమ్మతో గడపడం అసాధ్యం అయిన సందర్భాల్లో వీడియో మెసేజ్ పంపడం, ఈ-గ్రీటింగ్ కార్డులు పంపడం, అమ్మకు ఇష్టమైన పూలతో బొకే పంపడం, డిజిటల్ ఫోటో ఫ్రేమ్లు పంపడం చేయవచ్చు. తల్లి రుణం తీర్చుకోలేనిది:

అమ్మ ప్రేమను వ్యక్తం చేయడానికి అక్షరాలు చాలవు. నవమాసాలు మోసి, ప్రసవ వేదన భరించి, ఆలనాపాలనా చూసి, అన్నీ తానై సేవలు చేసిన తల్లికి ఏమిచ్చి రుణం తీర్చుకోగలం. మన ముందు నిలిచిన ఆది దేవుళ్లు అమ్మనాన్నలు మాత్రమే. నిస్వార్థతకు, నిజాయితీ కలిగిన ప్రేమకు, కొండంత త్యాగశీలతకు, అనిర్వచనీయ సురక్ష కవచాన్ని నిర్మించడానికి నిలువెత్తు నిదర్శనం అమ్మ. అమ్మకు పదవి విరమణ లేదు. పిల్లల కోసం తపించని రోజు ఉండదు. పిల్లల సేవలో అలసట ఎరుగదు. అమ్మ చనుబాల కన్న అమృతం లేదు. అమ్మ చేతి ముద్ద కన్న రుచి మరొకటి లేదు. బిడ్డ జీవితంలో ఉపాధ్యాయురాలు పాఠ్యాంశాలను నేర్పితే, అనంతజ్ఞాని వలె అమ్మ జీవిత పాఠాలను నేర్పుతుంది. బిడ్డకు తడబడే బుడిబుడి తొలి అడుగులు వేయడం నేర్పుతుంది. నిరక్షరాస్యులు తానైన అనంత లోకజ్ఞానాన్ని అమ్మ నూరి పోస్తుంది, తొలి పలుకులు నేర్పుతుంది. కలికాలం సుఖ సంతోషాలతో ఉండమని దీవిస్తుంది, దాని కోసం ఆరాటపోరాటాలు చేస్తుంది. అమ్మ కొంగు బిడ్డకు ఊతకర్ర, కొండంత అండ. చంక నెత్తుకొని లోకాన్ని పరిచయం చేస్తుంది. మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ, అతిథిదేవోభవ అన్న పెద్దలు సైతం తొలి గౌరవం అమ్మకే ఇచ్చారు. కింద పడిన ప్రతి సారి లేచి నడవమని చెప్పకనే జీవన పోరాటాన్ని నేర్పుతుంది. తల్లి నిస్వార్థ ప్రేమకు ప్రతీక. పిల్లల ఆనందమే తన ఆనందంగా భావిస్తూ, మానవత్వానికి ప్రతిరూపంగా నిలుస్తుంది అమ్మ. దయ, కరుణ, త్యాగం, నిస్వార్థం, ప్రేమల నిలువెత్తు కలబోత అమ్మ. పదాలు తెలియని పెదవులకు అమృత వాక్యం అమ్మ. అమ్మ చల్లని ఒడిలో మొదలైన జన్మ ఆసాంతం గెలుపోటముల తాపాల మిశ్రమమే. అనేక రకాల ప్రేమల్లో స్వచ్ఛమైనది తల్లి ప్రేమ. అమ్మంటే త్యాగమే కాదు, ఓ విలక్షణ వ్యక్తిత్వం, ఆశావహ దృక్కోణం. అమ్మ ఓ అనంత విశ్వవిద్యాలయం, ఓ తడారని ప్రేమామృతం. మనం ఏడుస్తున్నపుడు ప్రసవ వేదన మరిచి అమ్మ సంతోషపడే క్షణాలు మనం పుట్టిన తొలి గడియలు మాత్రమే. అమ్మ కడుపు చల్లగా, అమ్మ మనసు నిండుగా, అమ్మ ఒడి మెత్తగా, అమ్మ ప్రేమ స్వచ్ఛంగా ఉంటుందని మనందరికీ తెలుసు.కాలం మారుతోంది. తరాలు మారుతున్నాయి. విలువలు కొత్త రూపం దాల్చుతు న్నాయి. ప్రేమకు నిర్వచనం మారుతున్నది. స్నేహ భావాలు బలహీన పడుతున్నాయి. అను బంధాలు పతనం అవుతున్నాయి. అన్నీ సంపద చుట్టు తిరు గుతున్నాయి. కాని అమ్మ ప్రేమ మాత్రం కాలకాలం సుస్థిరం, శాశ్వతం. నేటి వేగవంతమైన జీవన పోరా టంలో అమ్మతో నిత్యం గడపడం భారత కుటుంబాల్లో సహితం అసాధ్యంగా తోస్తున్నది. అమ్మనాన్నలు విడాకులు తీసు కున్నా అమ్మ ప్రేమ మాత్రం చెక్కు చెదరని విలక్షణ అమూల్య నిధి. అమ్మను మది మందిరంలో ప్రతిష్టించుకొని, ఆమె దీవెనల మా టల మూటలను నెత్తిన పెట్టుకొని, అమ్మ ఆశయ సాధనకు కృషి చేద్దాం. అమ్మ ముఖంలో ఆనందాల సింగిడి వెలవడానికి మనం నేడే కారణం అవుదాం. అమ్మకు మనసారా కృతజ్ఞతల ప్రే మ పూల మాలలు వేద్దాం. అమ్మ నీ పాదాలకు వందనం, నీవు లేని మా బతుకు నిస్సారం.డా: బుర్ర మధుసూదన్ రెడ్డి 9949700037

# అద్భుత ఆవిష్కరణతోనే సుస్థిరాభివృద్ధి సుసాధ్యం

**(11 మే "జాతీయ సాంకేతికత దినోత్సవం" సందర్భంగా)**

11 మే 1988 రోజున రాజస్థాన్ సమీప పోక్రాన్ వద్ద భారత్ నిర్వహించిన "ఆపరేషన్ శక్తి" పరీక్షల ద్వారా భారత్ తన తొలి అణు పరీక్షలను దిగ్విజయంగా నిర్వహించడం జరిగింది. నాటి ప్రధానమంత్రి ఏ. బి. వాజ్‌పాయ్ నాయకత్వంలో మాజీ రాష్ట్రపతి ఏ పి జె అబ్దుల్ కలాం శాస్త్రవేత్తల బృందం విజయవంతంగా న్యూక్లియర్ పవర్‌ను ప్రదర్శించడంతో అణుశక్తిగల దేశాల జాబితాలో భారత్ సగర్వంగా చేరినట్లు అయ్యింది. ఈ అద్భుత పరీక్ష ద్వారా భారత శాస్త్రసాంకేతిక ప్రగతి ప్రపంచానికి అర్థం అయ్యింది. ఈ మహత్తర సందర్భానికి గుర్తుగా ప్రతి ఏట 11 మే రోజున దేశవ్యాప్తంగా "జాతీయ సాంకేతికత దినోకడత్సవం" లేదా "నేషనల్ టెక్నాలజీ డే" పాటిస్తున్నాం. నేడు భారత శాస్త్ర సాంకేతికతలతో పాటు నిరంతర ఆవిష్కరణలు దేశ సమగ్రాభివృద్ధికి పునాదులు వేస్తూనే ప్రపంచ పవర్‌హౌజ్‌గా కూడా కీర్తించబడుతున్నది. జాతీయ టెక్నాలజీ దినోత్సవం-2025:జాతీయ సాంకేతికత దినోత్సవం వేదికగా భారతీయ శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు, ఇంజనీర్ల సేవలను కొనియాడడం, వారిని సముచితంగా గౌరవించడం, యువత/ విద్యార్థిలోకాన్ని శాస్త్ర సాంకేతికశాస్త్రాల వైపు ఆకర్షించడం జరుగుతున్నది. నేటి ఏఐ యుగంలో సృజన, ఆవిష్కరణలకు పెద్ద పీట వేయడంతో మానవ జీవనశైలి సరళతరం కావడం, సుస్థిరాభివృద్ధి సుసాధ్యం కావడం జరుగుతున్నది. భారతీయ నూతన స్టార్టప్‌లకు ఊతం ఇవ్వడం, ఇన్నోవేషన్‌కు అధిక ప్రోత్సాహం ఇవ్వడం, ఔత్సాహిక టెక్నోక్రాట్లకు చేయూత అందించడం, స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథ్స్) రంగాలకు నేటి యువశక్తినా ఆకర్షించడం నిరంతరం కొనసాగాలి. జాతీయ టెక్నాలజీ దినోత్సవ వేదికగా భారతీయ శాస్త్ర సాంకేతికత కేంద్రంగా సెమినార్లు, కార్యశాలలు, టెక్ ప్రదర్శనలు, భారతీయ శాస్త్రసాంకేతిక ప్రగతిని స్పష్టం చేసే డాక్యుమెంటరీల ప్రదర్శనలు, శాస్త్ర ప్రగతి నివేదికలు, వైజ్ఞానికశాస్త్ర పోటీలు, పర్యావరణహిత టెక్నాలజీల వినియోగాలు, డిజిటల్ మాధ్యమాల్లో ప్రచారాలు లాంటివి నిర్వహిస్తారు. జాతీయ టెక్నాలజీ దినోత్సవం-2025 ఇతివృత్తం: 2025 జాతీయ టెక్నాలజీ దినోత్సవ ఇతివృత్తంగా "ఆవిష్కరణల ద్వారా భవిష్యత్తు సుస్థిరాభివృద్ధికి ఊతం ఇవ్వడం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. దేశ ఉజ్వల భవితకు పునాదులు వేస్తున్న శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలకు సముచిత గౌరవం ఇవ్వడం మన కనీస కర్తవ్యం. వాతావరణ మార్పులు, వనరుల కొరతలు, పర్యావరణ విధ్వంసం లాంటి ప్రధాన సవాళ్లను పరిష్కరించడానికి సృజనశీల ఆవిష్కరణలు కొనసాగాలి. భారత ప్రభుత్వ ఆత్మ నిర్భరతను సుసాధ్యం చేయడానికి అవసరమైన కట్టింగ్ ఎడ్జ్ టెక్నాలజీలను రూపొందించడం నిరంతరం కొనసాగుతున్నది. అంతరిక్ష ఆవిష్కరణలు, డిజిటల్ మౌళిక వనరులు, బయోటెక్నాలజీ, క్లీన్ ఎనర్జీ లాంటి అంశాల్లో భవిష్యత్తు లక్ష్యాలను అధిగమించడం జరగాలి. రేపటి భారతం ఇన్నోవేషన్, క్రియేటివిటీ, రీసర్చ్‌లను ప్రోత్సహిస్తూనే అంతరిక్షం, ఆరోగ్యం, డిజిటల్ వనరుల పరిజ్ఞానం పెరుగుతుందని గుర్తుంచుకోవాలి. సైన్స్ సూత్రీకరణలతో టెక్నాలజీ అనువర్తనాలు జనిస్తాయి. సైన్యడస్ లేకుండా టెక్నాలజీ లేదు, కాని టెక్నాలజీ లేకుండా సైన్స్ మనగలుగుతుంది. సైన్స్‌లోని ప్రతి ఆవిష్కరణ మానవాళి సరళ జీవనశైలికి ఏదో ఒక విధంగా ఉపయోగపడాలి. సైన్స్ అండ్ టెక్నాలజీలతో తరాల మధ్య పెద్ద అగాధాలు ఏర్పడుతున్నాయి. నేటి ఆవిష్కరణ రేపటికి అవిట్‌డేట్ అవుతున్నది. నేటి టెక్నాలజీని ఒడిసి పడితేనే అప్‌డేట్ అయినట్లు గౌరవిస్తున్నారు. నేటి యువత శాస్త్రసాంకేతికతల్లో అప్‌డేట్ కాకపోతే అవుట్‌డేట్ అయినట్లు అవమానకర విషయంగా భావించాలి. టెక్నాలజీ వాడని నేటి మానవుడు ఆది మానవుడిగా పరిగనించబడుతున్నాడు. భారతాన్ని టెక్నాలజీ హబ్‌గా మార్చడానికి నేటి యువత స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథ్స్) రంగాల్లో తమ సత్తాను చాటుకోవాలి. **డా: బుర్ర మధుసూదన్ రెడ్డి9949700037**

మెదక్ టుడే MEDAK TODAY తెలుగు దిన పత్రిక...
ఆదివారం, మే 11 2025

# పోలీస్ ఆఫీసర్ లేఖ యుద్ధంలో పాల్గొనేందుకు సైన్యంలోకి వీళ్లు వెళ్లవచ్చా

**పాకిస్థాన్ :**భారత్-పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో దేశభక్తితో సైన్యంలో చేరి పోరాడాలని చాలా మంది ఉవ్విళ్లూరుతున్నారు. ఈ క్రమంలో ఒక పోలీసు అధికారి యుద్ధంలో పాల్గొని దేశానికి సేవ చేయాలనే తన కోరికను వ్యక్తం చేస్తూ రాసిన లేఖ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సరిహద్దుల్లో నెలకొన్న పరిస్థితులు, దేశం కోసం ఏదైనా చేయాలనే తపన ఆ లేఖలో స్పష్టంగా కనిపిస్తోంది. అయితే, చట్టపరంగా పోలీసు అధికారులు నేరుగా యుద్ధంలో పాల్గొనగలరా? దీనికి సంబంధించిన నియమాలు ఏమిటి? తాజా పరిణామాల నేపథ్యంలో ఈ అంశాన్ని మరింత లోతుగా తెలుసుకుందాం.సాధారణంగా పోలీసుల ప్రధాన బాధ్యత దేశంలో అంతర్గత భద్రతను కాపాడడం. శాంతిభద్రతలను పరిరక్షించడం, నేరాలను నియంత్రించడం, ప్రజలకు రక్షణ కల్పించడం వారి ముఖ్య కర్తవ్యాలు. వారు సరిహద్దు భద్రత లేదా అంతర్జాతీయ యుద్ధాల్లో నేరుగా పాల్గొనరు. అయితే, దేశంలో యుద్ధం వంటి ప్రత్యేక పరిస్థితులు ఏర్పడినప్పుడు, పోలీసు శాఖలోని సీనియర్ స్థాయి అధికారులు తమవంతు సహకారం




అందించే అవకాశం ఉంటుంది.

నుంచి వస్తారు. ఈ బలగాలు సరిహద్దు భద్రత, ఉగ్రవాద నిరోధక కార్యకలాపాలు, ఉద్రిక్త ప్రాంతాలలో కీలకమైన పాత్ర పోషిస్తాయి. వారు సైన్యానికి సహాయంగా లేదా సైన్యంతో కలిసి పనిచేసే అవకాశం ఉంటుంది. కానీ వారు నేరుగా అంతర్జాతీయ యుద్ధాల్లో సైనికుల్లా పోరాడరు.ఒక దేశంలో అత్యవసర పరిస్థితి, అంటే యుద్ధం లేదా జాతీయ భద్రతకు తీవ్రమైన ముప్పు ఉన్నప్పుడు అక్కడి ప్రభుత్వం పోలీసులను సైన్యంలోకి పంపే అధికారం కలిగి ఉంటుంది. అయితే, దీని కోసం అధికారికంగా అత్యవసర పరిస్థితిని ప్రకటించాల్సి ఉంటుంది. సాధారణ పరిస్థితుల్లో పోలీసులను యుద్ధంలోకి పంపరు. ఎందుకంటే వారికి అంతర్జాతీయ యుద్ధాలు, సరిహద్దు పోరాటాలపై ప్రత్యేక శిక్షణ ఉండదు. వారి శిక్షణ అంతర్గత భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ ఆధారంగానే ఉంటుంది.

అయితే, ఒక పోలీసు అధికారి తన వ్యక్తిగత కోరిక మేరకు సైన్యంలో చేరడానికి అవకాశం ఉంది. వారు సాధారణ సైనిక భర్తీ ప్రక్రియ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు . సైన్యంలో సైనికుడిగా లేదా అధికారిగా చేరవచ్చు. అలా చేరిన తర్వాత వారు సైనిక శిక్షణ పొంది, యుద్ధంలో పాల్గొనడానికి అర్హత సాధిస్తారు. కానీ, వారు పోలీసు శాఖలో కొనసాగుతూ నేరుగా యుద్ధంలో పాల్గొనడానికి సాధారణంగా అనుమతి ఉండదు. వారు తమ పోలీసు ఉద్యోగానికి రాజీనామా చేసి సైన్యంలో పూర్తికాలం పనిచేయాల్సి ఉంటుంది.

# చెప్పే మాటలకు చేసే పనులకు పొంతన ఏది మంత్రి జీ



పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా కేవలం ఉగ్రవాదులనే లక్ష్యంగా చేసుకుని భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సంగతి తెలిసిందే. అది అక్కడితో అయిపోయింది! ఈ దాడుల్లో పాక్ పౌరులకు కానీ, సైనిక స్థావరాలకు కానీ భారత సైన్యం ఎక్కడా హాని తలపెట్టలేదు.. పెట్టాలనుకుంటే ఆ సమయంలో అది పెద్ద విషయమూ కాదు!కానీ... భారత్ లక్ష్యం పాక్ పౌరులు, పాక్ సైన్యం కాదు.. పాక్ పక్కలో దాక్కున్న ఉగ్రవాదులు! అయితే... తమ అమాయకులైన అమరవీరుల మరణాలకు ప్రతీకార చర్యలు తప్పవంటూ తగుదునమ్మా అంటూ భారత్ పై దాడులు మొదలుపెట్టింది పాక్. మరోపక్క నియంత్రణ రేఖ వెంబడి కాల్పుల విరమణ ఉల్లంఘనలు చేసింది.ఈ క్రమంలో గురువారం ఉదయం నుంచి సుమారు 36 ప్రాంతాలపై దాదాపు 400 డ్రోనులతో దాడులకు యత్నించింది. శుక్రవారం మరో 26 ప్రాంతాల్లో దాడులు చేసింది. ఈ విషయంలో స్కూల్స్, హాస్పటల్స్ పై కూడా దాడులు చేసే స్థాయికి దిగజారిపోయింది! మరి భారత సైన్యం ఊరుకుంటుందా? పాక్ గుండెలపై గురిపెట్టి బాదేసింది!భారత్ దాడుల దెబ్బకు పాకిస్థాన్ ప్రధాని సేఫ్ హౌస్ కి పోగా, పాక్ ఆర్మీ చీఫ్ కలుగుల్లో దాకొన్న పరిస్థితి! మరోపక్క 7 బిలియన్ డాలర్ల అప్పు అడిగితే... 1 బిలియన్ డాలర్లు ఇచ్చి సర్దుకోమని చెప్పింది ఐఎంఎఫ్! ఇది పాక్ ఉన్న ఆర్థిక పరిస్థితికి ఏపాటి? దీంతో.. తత్వం బోధపడిందో లేక డబుల్ యాక్షనో తెలియదు కానీ సన్నాయి నొక్కులు నొక్కుతోంది పాక్!అవును... భారత్ తో యుద్ధం వస్తే మామూలుగా ఉండదని.. ఈ యుద్ధంలో పాక్ మనుగడకు ప్రమాదం వస్తే ప్రపంచమే ఉండదని బీరాలు పలికిన పాక్.. రెండు రోజులకే చల్లబడినట్లు కనిపిస్తుంది. ఇందులో భాగంగా... మాట మరుస్తుంది. తాజాగా స్పందించిన పాక్ విదేశాంగ శాఖ మంత్రి ఇషాక్ దార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.ఇందులో భాగంగా... భారత్ తమపై చేస్తున్న సైనిక దాడిని ఇక్కడితో ఆపితే తాము కూడా ఉద్రిక్తతలు తగ్గించడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇరుదేశాల మధ్య దాడుల వల్ల పాక్ ఆర్థిక పరిస్థితి మరింత కుదేలవ్వడంతో పాటు ప్రజల పరిస్థితులు అధ్వాన్నంగా మారే ప్రమాదం ఉందని.. న్యూఢిల్లీతో చర్చలు జరపడానికి ఇస్లామాబాద్ సిద్ధంగా ఉందని పాక్ అధికారిక వర్గాలు తెలిపాయి!దీంతో... భారత్ దాడులు ఆపేస్తుందని చెబితే.. మా వాళ్లతో మాట్లాడి ఆపిస్తాను అని చెప్పాల్సిన స్థితిలో ఉన్న పాక్... భారత్ ఇక్కడితో ఆపేస్తే, మా వాళ్లతో మాట్లాడతాను అని చెప్పడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి అని ప్రశ్నిస్తున్నారు నెటిజన్లు. ఓ పక్క మానవత్వం మరిచి స్కూళు ,, ఆసుపత్రులపై కూడా దాడులు చేస్తున్న పాక్.. భారత్ 10 నిమిషాలు గ్యాప్ ఇస్తే బ్రతకనిస్తుందా?దీంతో... పాక్ చెప్పే కబుర్లకు, చేసే పనులకు ఏమైనా పొంతన ఉందా మినిస్టర్ జీ అని అని ఇషాక్ దార్ ని ప్రశ్నిస్తున్నారు నెటిజన్లు. ఇదే సమయంలో 'చూశారా సర్ పాక్ డబుల్ యాక్షన్' అంటూ సెటైర్లు పేలుస్తున్నారు. ఈ ఆలోచన మొదటి బుల్లెట్ పేల్చక ముందు ఉండాలని.. ఒకసారి రంగంలోకి దిగాక పిరికోడే బేరాలాడతారని అంటున్నారు.

# 'పాక్ నుంచి ఫోన్'కాల్పులు విరమణ ప్రకటించిన భారత్


**పాకిస్థాన్ :**గత మూడు రోజులుగా భారత్ పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. వందల డ్రోన్లు, మిస్సైళ్లు, యుద్ధ విమానాలతో భారత్ పై విరుచుకుపడుతుంది. ఆ ప్రయత్నాలను భారత సైన్యం విజయవంతంగా తిప్పికొడుతుంది. ఈ క్రమంలో పలువురు పౌరులు మరణించారు, గాయపడ్డ సంగతి తెలిసిందే. ఈ సమయంలో... భారత ప్రభుత్వం సంచలన ప్రకటన చేసింది.

అవును... గత మూడు రోజులుగా భారత్ - పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ... భారత ప్రభుత్వం సంచలన ప్రకటన చేసింది. ఇందులో భాగంగా... ఈ రోజు సాయంత్రం 5 గంటల నుంచి కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిందని తెలిపింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఈ విషయాన్ని వెల్లడించారు. దీనికి రెండు దేశాలు అంగీకరించాయని తెలిపారు.ఈ సందర్భంగా స్పందించిన మిస్రీ... పాకిస్థాన్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ (డీజీఎంఒ) ఈ మధ్యాహ్నం 3:30 గంటలకు భారత్ డీజీఎంవో కు ఫోన్ చేశారని.. ఇరు పక్షాలు భూమిపైనా, గాలిలో,



సముద్రంలో కాల్పులు, సైనిక చర్యలను సాయంత్రం 5 గంటల నుంచి నిలిపేయాలని అంగీకరించాయని తెలిపారు.ఇదే సమయంలో ఈ అండర్ స్టాండింగ్ ని అమలు చేయడానికి రెండు వైపులా సూచనలు ఇవ్వబడ్డాయని.. మే 12న డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ మళ్లీ మాట్లాడతారని విక్రమ్ మిస్రీ తెలిపారు. ఇదే సమయంలో... కాల్పుల విరమణపై ఇరుదేశాల సైన్యానికి తగిన ఆదేశాలు జారీ అయ్యాయని వెల్లడించారు.స్పందించిన పాకిస్థాన్ ఈ సందర్భంగా పాకిస్థాన్ డిప్యూటీ పీఎం, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. పాకిస్థాన్, భారత్ లు కాల్పుల విరమణకు అంగీకరించాయని.. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. ఇదే సమయంలో.. పాకిస్థాన్ ఎల్లప్పుడూ శాంతి భద్రతల కోసమే పాటుపడుందని చెప్పడం గమనార్హం.డొనాల్డ్ ట్రంప్ పోస్ట్:ఇలా భారతదేశం కాల్పుల విరమణను నిర్ధారించి, చర్చలను వివరించడానికి కొన్ని నిమిషాల ముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందిస్తూ... అది భారత్ పాక్ దేశాల మధ్య అమెరికా మధ్యవర్తిత్వంతో జరిగిన చర్చల ఫలితమని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు.ఈ సందర్భంగా స్పందించిన డొనాల్డ్ ట్రంప్... "అమెరికా మధ్యవర్తిత్వలో రాత్రంతా సుదీర్ఘంగా చర్చలు జరిగాయి.. తక్షణమే కాల్పుల విరమణ చేపట్టేందుకు భారతదేశం, పాకిస్థాన్ అంగీకరించాయి.. సరైన సమయంలో ఇరు దేశాలు విజ్ఞతతో, తెలివిగా వ్యవహరించాయి.. అందుకు ధన్యవాదాలు" అని సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు.

# భారత్ - పాక్ యుద్ధంపై జోస్యం ఇది వేణుస్వామికే సాధ్యం



**పాకిస్థాన్ :**ఓ పక్క భారత్ – పాక్ మధ్య ఉద్రిక్తత నెలకొన్న వేళ.. ఈ రెండు దేశాల మధ్య "యుద్ధం వస్తుందని" తాను ముందే చెప్పానని చెబుతూ వేణుస్వామి ఓ వీడియో విడుదల చేశారు. ఆ వీడియోలో తన పాతవీడియో ప్రదర్శించిన ఆయన.. 2025 ఉగాదికి పది రోజుల ముందు తాను ఓ ఇంటర్వ్యూలో చెప్పడం జరిగిందని చెబుతూ ఆ వీడియోలో బైట్ ని ప్రదర్శించారు.

ఆ వీడియోలో స్పందించిన వేణుస్వామి... 'జనాల మధ్య గొడవలు "అవ్వొచ్చు", రాష్ట్రాల మధ్య గొడవలు "అవ్వొచ్చు", దేశాల మధ్య గొడవలు "అవ్వొచ్చు", ముఖ్యమంత్రుల మధ్య గొడవలు "అవ్వొచ్చు", యుద్ధ వాతావరణం "రావ్వొచ్చు", యుద్ధమే "జరగొచ్చు", పాకిస్థాన్ కు మనకూ యుద్ధమే "జరగొచ్చు" ' అని అన్నారు.ఈ వీడియో బైట్ అక్కడితో కట్ చేసిన ఆయన... 'చూశారు కదా! నాకు తెలిసి పాకిస్థాన్ కు ఇండియాకు యుద్ధం "వస్తుంది" అని ఇంత "క్లియర్" గా చెప్పింది నేను ఒక్కడినే' అని చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో... 2025 నుంచి 2032 లోపు పాకిస్థాన్ లో 80శాతం వరకూ నాశనం అయ్యే "అవకాశం ఉంది" అని అన్నారు.

ఇదే సమయంలో.. 'మోడీది అనురాధ నక్షత్రం, వృషభ రాశి అని.. పాకిస్థాన్ ప్రధానిది ఆరుద్ర నక్షత్రం, మిథున రాశి అని.. అందువల్ల వీరిద్దరి మధ్య రాశుల కారణంగా షష్టాష్టక దోషము ఉందని.. అంటే, ఇద్దరికీ ఎప్పుడూ పడదని, వీళ్లిద్దరిదీ గొడవలకు దిగే కాంబినేషన్' అని వేణుస్వామి చెప్పుకొచ్చారు.ఈ కారణాల వల్ల 2025 మే 30 నుంచి 2032 వరకూ పాకిస్థాన్ దేశం 80 శాతం నాశనం అయిపోతుందని.. ఈ విషయాన్ని అండర్ లైన్ చేసుకోవాలని స్వామి నొక్కి చెప్పారు. అనంతరం.. ప్రస్తుతం మహాభారత యుద్ధ కాలంలో ఉన్న గ్రహాల కలయిక ఉన్నందు వల్ల.. దీని ఫలితంగా పాకిస్థాన్ ను 80% నాశనం చేసెటువంటి "అవకాశం ఉంటుంది" అని వేణుస్వామి తెలిపారు.ఇదే క్రమంలో... ప్రపంచ వ్యాప్తంగా చాలా సంచలనాలు ఉంటాయని మొదలుపెట్టిన ఆయన... అతిముఖ్యమైనటువంటి పెద్ద పెద్ద నాయకులు, పెద్ద పెద్ద సినిమా నటుల మరణం అనేది సంభవించే "అవకాశం ఉంది".. అలాగే ఇతర దేశాల్లో కూడా యుద్ధ వాతావరణం ఉంటుంది.. ఆర్థిక మధ్యం ప్రపంచాన్ని అతలాకుతలం చేసే "అవకాశం ఉంది".. ప్రకృతి వైపరీత్యాలు చాలా ఎక్కువగా ఉండెటువంటి "అవకాశం ఉంది" అని తెలిపారు!దీంతో... ఇండియా పాకిస్థాన్ యుద్ధం జరగొచ్చు.. జనాలు పోవచ్చు.. పెద్ద పెద్ద రాజకీయ నాయకులు పోవచ్చు.. హీరోలు పోవచ్చు.. ఆర్థిక మాంద్య రావొచ్చు.. ప్రకృతి విపత్తులు ఎక్కువగా ఉండొచ్చు.. అంటూ ఇలాంటి జోస్యం చెప్పడం వేణుస్వామికి మాత్రమే సాధ్యమని, ఇలా చెప్పడం చిన్నవిషయం కాదని, దానికి చాలా అన్నుభవం అవసరమని ఆయన అభిమానులు స్పందిస్తున్నారు.ఇదే సమయంలో... పాక్ లో 40% బలుచిస్తాన్ ఆక్రమించుకుని.. పీఓకే ను భారత్ తిరిగి తీసుకుని.. సింధూ నదీ జలాలను అడ్డుకున్న కారణంగా పాక్ లోని సుమారు 16 లక్షల హెక్టార్ల వ్యవసాయ భూమిలో చాలా వరకూ పోవచ్చు.. ఇవన్నీ కలిపితే పాకిస్థాన్ "80% వరకూ" నాశనం అయ్యే అవకాశం ఉందని చెప్పడం చిన్న విషయం కాదని ఆయన ఫ్యాన్స్ అంటున్నారు!

ఇక, ప్రపంచ వ్యాప్తంగా "పెద్ద పెద్ద" నాయకులంటే సుమారు 60 – 70 ఏళ్లు పైబడిన .

# పీవోకే భారత్ లో విలీనం కావాల్సిందే

**కాశ్మీర్:** అన్నది 1947 నాటికి ఒక స్వతంత్ర రాజ్యం. దానిని భయపెటపాక్ ఆక్రమిత కాశ్మీర్ షార్ట్ కట్ లో పీఓకే. అసలు కాశ్మీర్ అన్నది 1947 నాటికి ఒక స్వతంత్ర రాజ్యం. దానిని భయపెట్టి బెదిరించి తమలో కలుపుకోవాలని కొత్తగా ఒక దేశంగా ఆనాడు ఏర్పాటు అయిన పాక్ చేయాల్సింది అంతా చేసింది. అయితే కాశ్మీర్ ని ఏలుతున్న రాజు భారత్ తోనే ఉంటేనే తమకు మనుగడ క్షేమం అనుకుని భారత్ వైపు మొగ్గు చూపాడు. అలా భారత్ లో కాశ్మీర్ చేరడం జరిగింది. అయితే ఇది గిట్టని పాకిస్థాన్ కాశ్మీర్ మీద యుద్ధం చేసి తమలో కలిపేసుకోవాలని చూసింది.ఆ సమయంలో భారత్ తన సైన్యాన్ని కాశ్మీర్ కి పంపించి పాక్ తో యుద్ధం చేసింది. అలా



పాక్ ని తరిమికొట్టింది. అయితే అందులో మూడవ వంతు భూభాగాన్ని పాక్ ఆక్రమించుకుని కూర్చుంది. భారత్ లో విలీనం అయిన కాశ్మీర్ వద్ద రెండు వంతులు భూభాగం ఉంది.ఇది జరిగి దాదాపు ఎనభై ఏళ్ళు గడుస్తున్నా పాక్ ఆక్రమిత కాశ్మీర్ ని మాత్రం భారత్ తిరిగి తెచ్చుకో లేకపోతోంది. ఆ లోటు అలాగే ఉంది. ఈ మధ్యలో 1965లో పాక్ తో భారత్ జరిగిపిన యుద్ధంతో భారత్ గెలిచింది. అయినా ఆక్రమిత కాశ్మీర్ ని తెచ్చుకోలేదు. 1971లో అయింతే పాక్ భూభాగం మీదనే వెళ్ళి లాహోర్ దాకా భారత్ సైనికులు కదం తొక్కి పాక్ కి శృంగభంగం చేశారు. అయినా ఈసారి కూడా పాక్ ఆక్రమిత కాశ్మీర్ ని వెనక్కి తెచ్చి కలుపుకోలేదు. 1999లో కార్గిల్ యుద్ధం లో భారత్ విజేతగా నిలిచినా ముగిసింది.

# 'సౌత్ కాండిడేట్లు వద్దు' సొంత గడ్డపై వివక్ష..




**ముంబై:**దేశం కోసం సైనికులు సరిహద్దుల్లో ప్రాణాలొడ్డి పోరాడుతుంటే.. సొంత గడ్డపై ప్రాంతీయ విద్వేషాలు మొదలయ్యాయి. ముంబైకి చెందిన ఒక సంస్థ ఉద్యోగ ప్రకటనలో చేసిన పని తీవ్ర దుమారం రేపుతోంది. 'సౌత్ కాండిడేట్లు వద్దు' అంటూ బహిరంగంగా చెప్పడానికి ఆ సంస్థకు ఎంత ధైర్యం? కేవలం పురుష టెక్కీల కోసమే ఈ ఉద్యోగం అంటూ చేసిన ప్రకటన ఇప్పుడు దేశవ్యాప్తంగా ఆగ్రహానికి కారణమైంది. ఇంతకీ ఆ సంస్థ ఏం చేసిందో వివరంగా తెలుసుకుందాం.ముంబైకి చెందిన ఒక సంస్థ విక్రోలి ప్రాంతంలోని టెక్నికల్ ఉద్యోగం కోసం ప్రకటన రిలీజ్ చేసింది. అందులో దరఖాస్తుదారులు రెండు మూడు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలని, వెంటనే విధుల్లో చేరడానికి సిద్ధంగా ఉండాలని, తప్పనిసరిగా ఆఫీసులో పనిచేయాలని పేర్కొంది. సెలక్షన్ ప్రాసెస్ లో వర్చువల్ ఇంటర్వ్యూ తర్వాత పర్సనల్ ఇంటర్వ్యూ కూడా ఉంటుందని కూడా తెలిపింది.డేటాబేస్ నిర్వహణ, బ్యాకప్ రికవరీ, విపత్తు నిర్వహణ వ్యూహాలు వంటి నిర్దిష్ట నైపుణ్యాలు కలిగిన అభ్యర్థులను ఆ సంస్థ కోరుతోంది. అయితే, అందరినీ ఆగ్రహానికి గురిచేసిన విషయం ఏమిటంటే.. ప్రాంతం ఆధారంగా చూపిన వివక్ష.. మన భారతీయ సైన్యం సరిహద్దుల్లో శత్రువులతో పోరాడుతుంటే, సొంత దేశంలోనే ఉత్తర, దక్షిణ ప్రాంతాల పేరుతో వివక్ష చూపడం అత్యంత బాధాకరం.ఈ ఉద్యోగ ప్రకటన స్క్రీన్ షాట్లు, ఒక అభ్యర్థి తీవ్రమైన స్పందన వెంటనే ఆన్‌లైన్‌లో వైరల్ అయ్యాయి. దక్షిణ భారతీయులు ఇతరులను మరింత ఆదరిస్తారని, అవమానం ఎదురైనా మర్యాదగా ఉంటారని ఆ అభ్యర్థి సంస్థ ప్రాంతీయ దురభిమానాన్ని తీవ్రంగా విమర్శించాడు. ఈ పరిస్థితి ఆఫీసుల్లో వివక్ష, నియామకాల్లో ప్రాంతీయ దురభిమానం గురించిన చర్చను మళ్లీ తెర మీదకు తెచ్చింది.

## 'సైరన్ల' విషయంలో మీడియా ఛానెళ్లకు కేంద్రం కీలక అడ్వైజరీ



ప్రస్తుతం భారత్ పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ సమయంలో కేంద్రం పలు సంస్థలకు కీలక ఆదేశాలు జారీ చేస్తుంది. ఇందులో భాగంగా... జాతీయ భద్రత దృష్ట్యా పాకిస్థాన్ కు చెందిన అన్ని సినిమాలు, పాటలు, వెబ్ సిరీస్ లు, పాడ్ కాస్ట్ లను తక్షణమే తొలగించాల్సి ఉంటుందని ఐ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.ఆపరేషన్ సిందూర్ కొనసాగుతున్న నేపథ్యంలో.. పాక్ నుంచి వచ్చే అన్ని కంటెంట్ లను నిలిపివేయాలని, ఇప్పటికే ఉన్నవాటిని తొలగించాలని ఓటీటీ ఫ్లాట్ ఫామ్స్, స్ట్రీమర్ లను ఆదేశించింది. ఇదే సమయంలో సోషల్ మీడియా పోస్టుల విషయంలోనూ అప్రమత్తంగా ఉండాలని తెలిపింది. ఈ నేపథ్యంలో తాజాగా న్యూస్ ఛానల్స్ కు అడ్వైజరీ జారీ చేసింది.అవును... భారత్-పాక్ ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడం, ఆపరేషన్ సిందూర్ కొనసాగుతున్న వేళ పౌరులను అప్రమత్తం చేయడానికి వినియోగించే సైరన్ లను వార్తా కార్యక్రమాల్లో ఉపయోగించొద్దని మీడియా ఛానెళ్లకు కేంద్రం సూచించింది. కేవలం మాక్ డ్రిల్ ల సమయంలో పౌరులకు అవగాహన కోసమే వినియోగించాలని పేర్కొంటూ అడ్వైజరీ జారీ చేసింది.ఇలా అస్తమానం ఈ శబ్దాలు వినిపిస్తే ప్రజల్లో గందరగోళానికి దారితీస్తాయని.. నిజంగా అత్యవసర సమయాల్లో వీటిని వినియోగించినప్పుడు పౌరులు వీటిని తేలికగా తీసుకునే ప్రమాదం ఉందని ప్రభుత్వం పేర్కొంది. దీనికి సంబంధించి కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలోని డైరెక్టరేట్ ఆఫ్ ఫైర్ సర్వీస్, సివిల్ డిఫెన్స్ అండ్ హోంగార్డ్స్ విభాగాలు చేశాయి.


# వాళ్ళందరికీ దుర్మార్గ పాక్ ఉండాలి

**పాకిస్థాన్:**పాకిస్థాన్ పుట్టుక వెనక కుట్ర అందరికీ తెలిసిందే. ఈ రోజున యునైటెడ్ కింగ్ డం గా ఉన్న బ్రిటిష్ పాలకులకు ఆనాడే భారత్ ని శాశ్వతంగా దెబ్బ తీయడానికి అన్నట్లుగా పాక్ ని సృష్టించారు. ఏకాండీగా ఉన్న భారత్ ని ఆక్రమించుకుని రెండు వందల ఏళ్ళ పాటు కర్కశ పాలన సాగించిన బ్రిటిష్ వారు పోతూ పోతూ దేశ విభజన చేసి



పోయారు. అఖండ భారత్ ని రెండు ముక్కలు చేశారు.అది లగాయితూ గడచిన ఏడున్నర దశాబ్దాల కాలంలో భారత్ ఎక్కడా సుఖపడింది లేదు. పాకిస్థాన్ 1947 ఆగస్టు 14న ఏర్పాటు అయింది. అంటే భారత్ కి ఒక రోజు ముందు అన్న మాట. తన మానాన తాను బతకకుండా భారత్ మీద అదే ఏడాది కయ్యానికి కాలు దువ్వింది. అక్టోబర్ లో అప్పటికి స్వతంత్ర రాజ్యంగా ఉన్న కాశ్మీర్ భారత్ లో కలుస్తామంటే పాక్ ఆ దేశం మీదకు దండెత్తింది.అలా పాక్ తో భారత్ కి తొలి యుద్ధం వచ్చింది. ఆనాడు కాశ్మీర్ లో మూడవ వంతు భాగాన్ని తీసుకుని నేటికీ తన వద్దనే అట్టేపెట్టుకుని ఉగ్ర మూకలను పెంచి పోషిస్తూ పాక్ భారత్ ని ఎన్ని తిప్పలు పెట్టాలో అన్నీ పెడుతోంది. బయట వారికి కన్ను గప్పి భారత్ మీదకు ఉగ్ర మూకలను ఎగదోసి ప్రచ్ఛన్న యుద్ధానికి తెగ బడుతూ ఎంత నష్టం చేయాలో అంతా చేస్తూ వస్తుంది.

## ఆపరేషన్ సిందూర్ దాడుల్లో హతమైన ఉగ్రవాదులు వీరే




**పాకిస్థాన్:**ఏప్రిల్ 22న పహల్గాంలో ఉగ్ర వాదులు జరిపిన పాశవిక దాడికి ప్రతికారంగా మే 7వ తేదీ తెల్లవారుజామున 1:05 నుంచి 1:30 వరకూ పాక్, పీఓకే లోని ఉగ్రశిబిరాలపై భారత సైన్యం విరుచుకుపడిపోయింది. కేవలం 25 నిమిషాల్లో 9 ఉగ్రశిబిరాలు, 100కు పైగా ఉగ్రమూకల నాశనం జరిగింది. ఈ సమయంలో ఆ దాడుల్లో మరణించిన ఉగ్రవాదుల పేర్లు బయటకు వచ్చాయి.అవును... కేవలం 25 నిమిషాల వ్యవధిలో దాదాపు 970 కి.మీ. విస్తీర్ణంలో 100మందికి పైగా ఉగ్రమూకలను భారత సైన్యం మట్టుబెట్టింది. ఈ స్థాయిలో దత్తపుత్రుల చావు వార్త విని పాక్ విలవిల్లాడింది! ఈ సమయంలో.. ఆ దాడుల్లో మరణించిన ఉగ్రవాదుల పేర్లు తెరపైకి వచ్చాయి. వారంతా లష్కరే తోయిబా, జైషే మహ్మద్ సంస్థలకు చెందిన కీలక వ్యక్తులుగా చెబుతున్నారు.భారత దాడుల్లో మరణించిన అనేక మంది ఉగ్రవాదుల్లో ప్రస్తుతం ఐదుగురు పేర్లు బయటకు రాగా.. లష్కరే తోయిబాకు చెందిన వారు ముగ్గురు, జైషే మహ్మద్ గ్రూపుకు చెందిన వారు ఐదుగురు ఉన్నారు. వీరంతా పాక్ కేంద్రంగా పనిచేస్తున్న ఆయా ఉగ్రవాద సంస్థల్లో అత్యంత ఉన్నత స్థాయి వ్యక్తులని, ఆ సంస్థల చీఫ్ ల బంధువులని చెబుతున్నారు.?తాజాగా బయటకు వచ్చిన పేర్లలో... జైషే చీఫ్ మసూద్ అజార్ పెద్ద బావమరిది, బహావల్ పూర్ లోని మర్కజ్ సుభాన్ అల్లా ఆధిపతి హఫీజ్ మహ్మద్ జమీల్ కూడా ఉన్నాడు. యువతను తీవ్రవాదం వైపు నడిపించడంలో ఇతడు ప్రసిద్ధి చెందాడు. ఇక లష్కరే అగ్ర కమాండర్ ముదస్సర్ ఖదియాన్ ఖాస్ అంత్యక్రియలో పాక్ సైన్యం సమర్పించింది.

## ఆయుధాలతో కంటే అబద్ధాలతో యుద్ధం చేస్తున్న పాక్

**పాకిస్తాన్ :**ఒళ్లంతా కుట్రలు.. కుతంత్రాలు.. భారత్ మీద అనుక్షణం విషం చిమ్మే పాకిస్తాన్ తాజాగా నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో తన ద్వేషాన్ని మరింత పెంచుకుంటోంది. అధర్మ యుద్ధం చేస్తోంది. ఆయుధాలతో యుద్ధాన్ని వదిలేసిన పాకిస్తాన్.. దానికి మించి అబద్ధాల్ని ప్రచారం చేసే యుద్ధాన్ని చేస్తోంది. ఇప్పుడున్న



సోషల్ మీడియా కాలంలో నిజాల కంటే అబద్ధాలు అత్యంత వేగంగా ప్రపంచాన్నిచుట్టి వస్తున్న వేళ..దాన్నే యుద్ధ ఆయుధంగా వాడుతోంది.తాను చెప్పాలనుకున్న అబద్ధాల్ని తనతో పాటు.. తన మిత్రుల సాయాన్ని కోరి.. వారితో లోకం మొత్తానికి తప్పుడు ప్రచారం జరిగేలా ప్లాన్ చేసిందని చెప్పాలి. ఇలా చేస్తున్న ప్రచారాన్ని కాస్త ఆలస్యంగా గుర్తించింది భారత్. ఉద్రిక్తతల వేళ.. పాక్ చేసే తప్పుడు ప్రచారంతో పాటు.. ఆ దేశానికి మద్దతు ఇచ్చే మిత్రదేశాల సాయం తీసుకొని తాను క్రియేట్ చేసిన తప్పుడు ప్రచారాన్ని ప్రపంచం నమ్మేలా చేస్తోంది.భారత అమ్ములపొదిలో అత్యంత శక్తివంతమైన గగనతల రక్షణ వ్యవస్థ ఎస్ 400 ను పాకిస్తాన్ ఒక క్షిపణితో కూల్చేసినట్లుగా జరుగుతున్న ప్రచారం ఈ కోవకు చెందినదే.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095-9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..